నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వరంగల్ హనుమకొండ

సోమవారం 11 డిసెంబర్ 2023 | MONDAY, DECEMBER 11, 2023 | WARANGAL HANUMAKONDA | పేజీలు PAGES : 8





సమావేశంలో మాట్లాడుతున్న వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్

## ప్రాణం ఉన్నంత వరకూ ప్రజలకు సేవ చేస్తా

8లో

- ప్రజా తీర్పును గౌరవిస్తూ అందుబాటులో ఉంటా
- పంచాయతీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలి
- వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్
- నియోజకవర్గ స్థాయి సమావేశం

## క్యాంపు ఆఫీస్‌లో నాయిని అనుచరుల దౌర్జన్యం

8

- మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ శిలాఫలకం ధ్వంసం
- చేయడంపై బీఆర్ఎస్ శ్రేణుల ఆగ్రహం
- కలెక్టర్, సీపీ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి



నాయిని అనుచరులు ధ్వంసం చేసిన శిలాఫలకం



మహిళా గ్రూపు ద్వారా తీసుకున్న రుణంతో నడుపుతున్న కిరాణంలో రజిత

*నాలుగు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు*

- చేయూతనిచ్చిన గత ప్రభుత్వ సాయం
- రాగి, గోధుమ, బియ్యపు పిండి, కారంపొడి తయారీ
- ప్యాకింగ్‌లతో పట్టణాలకు సరఫరా
- ఫ్లిప్‌కార్ట్ ఆర్డర్లకు సైతం దరఖాస్తు
- జయశంకర్ జిల్లా జడల్‌పేట మహిళా రైతు రజిత విజయగాథ

- మధ్యపేజీలో



తన నివాసంలో తయారు చేసిన పసుపు, కారం పొడిని ప్యాకింగ్ చేస్తున్న రజిత

# స్వయం రుణం.. ఉపాధి ఘనం

## సరికొత్త ఆలోచనతో మారిన తలరాత

స్వయం సహాయక సంఘం ఆమె తలరాతను మార్చేసింది. కేవలం వ్యవసాయంతోనే కాకుండా ప్రత్యామ్నాయ ఆదాయం సంపాదించాలనే ఆలోచనకు 'ఎస్‌హెచ్‌జీ' ఊతమిచ్చి ఉపాధికి మార్గం చూపింది. ఫలితంగా సొంత గ్రామంలో నాలుగు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పి గత సర్కారీ సాయాన్ని సద్వినియోగం చేసుకున్నది. భర్త సహకారంతో బల్క్‌గా ముడిసరుకులు తెచ్చుకుని రాగి, గోధుమపిండి, బియ్యం పిండి, కారంపొడి తయారు చేస్తూ పరిసర పట్టణాలకు రవాణా చేస్తున్నది. సరికొత్త వ్యాపార ఆలోచనలతో ముందుకు సాగుతూ ఆదర్శంగా నిలుస్తున్నది జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడల్‌పేటకు చెందిన మహిళా రైతు కొమురవెల్లి రజిత. ఇటీవల డీఆర్‌డీఏ ద్వారా ఫ్లిప్‌కార్ట్ ఆర్డర్లకు సైతం దరఖాస్తు చేసుకొని విజయవంతంగా దూసుకెళ్తున్నది.

*- జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 10*
*(నమస్తే తెలంగాణ)*

# కొండ దిగిన కోడి

## భారీగా పడిపోయిన చికెన్ ధరలు

2

- ప్రస్తుతం విత్ స్కిన్ రూ.120, స్కిన్‌లెస్ రూ.140
- ఎన్నికల సమయంలో రూ.250కి పైనే..
- కార్తీక మాసం, అయ్యప్ప దీక్షలతో తగ్గిన ధరలు



చికెన్ ధరలు భారీగా తగ్గాయి. ఎన్నికల సమయంలో రూ.250కి పైగానే ఉన్న ధరలు ఒక్కసారిగా పడిపోవడంతో వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం విత్ స్కిన్ కిలోకు రూ.120, స్కిన్ లెస్ రూ.140 చొప్పున అమ్ముతున్నారు. కార్తీకమాసం, అయ్యప్ప దీక్షలు ఉండడంతోపాటు ఎన్నికలు ముగియడం వంటి కారణాలతో చికెన్ ధరలు తగ్గాయని వ్యాపారులు చెబుతున్నారు.

- ములుగు, డిసెంబర్ 10
(నమస్తే తెలంగాణ) /జనగామ రూరల్

